సాక్షి రంగారెడ్డి

శుక్రవారం । 1 । సెప్టెంబర్ । 2023



సమాజ రక్షణకు గ్రేహౌండ్స్

సమాజ రక్షణ కోసమే గ్రేహౌండ్స్ సిబ్బంది పనిచేస్తారని అడిషనల్ డీజీ విజయ్‌కుమార్ అన్నారు. 8లో▸



లోక్ అదాలత్

పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసమే లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామని రిటైర్డ్ జడ్జి సాంబశివరావు తెలిపారు. 8లో▸



నిందితులను పట్టుకుంటాం

శివలింగాన్ని ధ్వంసం చేసిన దుండగులను త్వరలోనే పట్టుకుంటామని ఇన్‌స్పెక్టర్ సురేష్ అన్నారు. 8లో▸



మంత్రి మహేందర్‌రెడ్డికి రాఖీ కడుతున్న సోదరి నర్మద



తమ్ముడు నర్సింహారెడ్డికి రాఖీ కడుతున్న విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి

రాఖీ..రక్ష

రాఖీ పౌర్ణమి పండుగను జిల్లా వాసులు గురువారం ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు, యువతులు, బాలికలు వారివారి సోదరులకు రాఖీ కట్టి మీరే మాకు రక్ష అని కోరారు. వారు సైతం అక్కాచెల్లెళ్లకు స్వీట్లు తినిపించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పండుగ నేపథ్యంలో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి రాఖీ కడుతున్న సోదరి యశోద

న్యూస్‌రీల్

సూర్యగిరి ఎల్లమ్మతల్లికి వెండి పాదుకలు



పాదుకలు సమర్పిస్తున్న దాతలు

మహేశ్వరం: తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల శ్రీసూర్యగిరి రేణుకా ఎల్లమ్మ అమ్మవారికి తుక్కుగూడకు చెందిన కందాడ మమత, మల్లేశ్ దంపతులు రూ.1.70లక్షల విలువైన వెండి పాదుకలను అందజేశారు. గురువారం ప్రత్యేక పూజల అనంతరం దాతలు ఆలయ ట్రస్టీ చైర్మన్, డైరెక్టర్లకు ఈ పాదుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, రావిర్యాల మాజీ సర్పంచ్ జెల్లెల లక్ష్మయ్య, యాదయ్య, ఆలయ మాజీ చైర్మన్ నిమ్మ విష్ణువర్ధన్‌రెడ్డి, ఆలయ డైరెక్టర్ నాగేష్‌గౌడ్, నాయకులు నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు యూటీఎఫ్ ధర్నా

షాబాద్: నగరంలోని ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్‌లో శుక్రవారం ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యల పరిష్కారానికి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శివారెడ్డి గురువారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఐఆర్, పీఆర్సీ, ఓపీఎస్ సాధన కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాల కమిటీ మహా ధర్నా నిర్వహిస్తోందన్నారు. ద్ మండలంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, ప్రభాకర్, స్వప్న, శ్రీనివాస్ తదితరులున్నారు.

వారసుడికి ‘హస్త’మందేనా..?

చేవెళ్ల కాంగ్రెస్ టికెట్‌కు దరఖాస్తు చేసుకున్న నంది నరహరి



చేవెళ్ల: బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించడంతో వారు ప్రచారంలో పల్లెలు చుట్టేస్తున్నారు. కాగా చేవెళ్ల నియోజకవర్గం కోసం కాంగ్రెస్ నుంచి 14 మంది ఆశావహులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో దివంగత మాజీ ఎంపీ నంది ఎల్లయ్య వారసుడిగా ఆయన సోదరుడి కుమారుడు నంది నరహరి దరఖాస్తు చేసుకున్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ.. పార్టీ సీనియర్ నాయకుడు, ఆరుసార్లు ఎంపీగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన నంది ఎల్లయ్య వారసుడిగా, పార్టీలో పనిచేసిన సీనియర్‌గా తనకు పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించాలని కోరారు. నంది ఎల్లయ్య వెంట ఉంటూ పార్టీ పటిష్టానికి పనిచేశానని .. గతంలో పార్టీ అధిష్టానం సైతం సముచిత స్థానం కల్పిస్తామందని గుర్తు చేశారు. తనకు అవకాశం ఇస్తే గెలిచి అసెంబ్లీకి వస్తానన్నారు.

గురుకులంలో సోనూసూద్ సందడి



సినీ నటుడు సోనూసూద్‌తో విద్యార్థినులు

కందుకూరు: మండల పరిధిలోని గూడూరు ఎస్సీ బాలికల గురుకుల విద్యాలయంలో గురువారం నటుడు సోనూసూద్ సందడి చేశారు. త్వరలో విడుదల కానున్న ×తురుం ఖాన్‌ె సినిమా నిర్మాత, మండల పరిధిలోని మహ్మద్‌నగర్‌కు చెందిన ఆసిఫ్ ఆలీ ఆహ్వానం మేరకు ఆయన ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సోనూసూద్‌కు రాఖీలు కట్టి ఫొటోలు దిగారు. అనంతరం తుమ్మలూరు పరిధిలోని బీటీఆర్ మ్యాక్ ప్రాజెక్టులో మొక్కలు నాటారు.

కాంగిరేస్



8 నియోజకవర్గాల్లో.. 83 మంది ఆశావహులు

- అసెంబ్లీ టికెట్ కోసం దరఖాస్తుల అందజేత
- అవకాశం ఇవ్వాలని అధిష్టానం చుట్టూ చక్కర్లు
- మొదలైన అభ్యర్థుల స్క్రీనింగ్
- ‘హస్తవాసి’ ఎవరోనని సర్వత్రా ఉత్కంఠ

సాక్షి, రంగారెడ్డి జిల్లా: కాంగ్రెస్ పార్టీ తరఫున అసెంబ్లీ బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అధికార బీఆర్ఎస్ నుంచి కేండెట్లను ప్రకటించడంతో.. హస్తం పార్టీలో సైతం కేండెట్ల ఎంపికకు కసరత్తు జరుగుతోంది. ఇందులో భాగంగా మొదట ఆశావహుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. దీనికి పార్టీ నేతల నుంచి అనూహ్య స్పందన లభించింది. జిల్లా వ్యాప్తంగా ఎనిమిది నియోజకవర్గాలకు గాను 83 మంది టికెట్ కోసం అర్జీ పెట్టుకున్నారు. శేరిలింగంపల్లి, చేవెళ్ల నుంచి అత్యధికంగా 14 మంది చొప్పున దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలతో పాటుగా సాధారణ కార్యకర్తలూ ఉన్నారు. అధిష్టానం ఆశీస్సులు ఎవరికి దక్కుతాయో..? పార్టీ బీ ఫాం ఎవరికి వస్తుందోనని సర్వత్రా టెన్షన్ నెలకొంది. ఇప్పటికే వచ్చిన దరఖాస్తుల ఆధారంగా అభ్యర్థుల ఆర్థిక స్తోమత, సామాజిక సేవా కార్యక్రమాలు, స్థానిక రాజకీయ సమీకరణాలను బేరీజు వేస్తూ స్క్రీనింగ్ కమిటీ వడపోత చేపట్టింది.

వలస నేతలకు టికెట్ ‘చే’జిక్కేనా?

ఈ నెల 25తో దరఖాస్తుల గడువు ముగియడంతో గులాబీ బాస్ టికెట్ నిరాకరించిన వారు పలు నియోజకవర్గాల్లో హస్తం వైపు చూస్తున్నారు. వీరికి టికెట్ దక్కుతుందా లేదా ఇప్పటికే ధరావత్తు చెల్లించి దరఖాస్తు చేసుకున్న వారితోనే అభ్యర్థులను ప్రకటిస్తారా..? మరో మారు దరఖాస్తులను ఆహ్వానిస్తారా తెలియాల్సి ఉంది. ఆశావహులు మాత్రం ఢిల్లీ స్థాయిలో నేతలను ప్రసన్నం చేసుకునేందుకు యత్నిస్తున్నట్లు సమాచారం.

ఆశావహులు వీరే..

- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి 9 దరఖాస్తులందగా వీరిలో మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఈ.చంద్రశేఖర్ గౌడ్(ఈసీ శేఖర్) కొత్తకుర్మ శివకుమార్, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, దండెం రాంరెడ్డి, పంది పెంటయ్య, మర్రి నిరంజన్‌రెడ్డి, గుండ్లపల్లి హరిత, పాశం లక్ష్మీపతిగౌడ్ ఉన్నారు.
- ఎల్బీనగర్ నుంచి 10 దరఖాస్తులు వచ్చాయి. వీరిలో మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి, సూదిని మహేందర్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, డి.దేవేందర్, మిద్దెల జితేందర్, డాక్టర్ ఆర్.రిషి అరుణ్‌కుమార్, పృథ్వీ చౌదరి వేముల, గున్నాల రఘునందన్‌గౌడ్ ఉన్నారు.
- మహేశ్వరం సెగ్మెంట్ నుంచి 8 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిగురింత పారిజాతా నర్సింహారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి, వై.అమరేందర్‌రెడ్డి, కొత్త మనోహర్‌రెడ్డి, జమ్ములపురపు శ్రీనివాసరావు, ఏనుగు జంగారెడ్డి, బంగారు బాబు ఉన్నారు.
- రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి 11 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఎం.జనార్దన్‌రెడ్డి, ముద్దగోని వేణుగోపాల్‌గౌడ్, బొర్ర జ్ఞానేశ్వర్, ఉజ్మా అశ్వయ్, ఎం.జైపాల్ రెడ్డి, కస్తూరి నరేందర్, కొటిల్య గుజ్జా, గౌరిస తీశ్, ఎ.సదాలక్ష్మి, జల్‌పల్లి నరేందర్, డాక్టర్ అమరేందర్ ఉన్నారు.
- శేరిలింగంపల్లి టికెట్ కోసం అత్యధికంగా 14 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో మన్నె సతీశ్ కుమార్, కొటింరెడ్డి వినయ్‌రెడ్డి, జెరిపెటి జైపాల్, ఎస్.సత్యనారాయణరావు, గంగాల మహిపాల్ యాదవ్, వెలగపూడి వీవీఎస్ చౌదరి, ఎం.రఘునందన్‌రెడ్డి, జి.ఆంజనేయులు, జె.రామచందర్‌రాజు, పి.జలేందర్‌రావు, ఎండీ ఇలీయాస్ షరీఫ్, చంగాటి కిషోర్, మారబోయిన రఘునాథ్ యాదవ్, కొమరగోని శంకర్‌గౌడ్ ఉన్నారు.
- చేవెళ్ల బరిలో నిలిచేందుకు సైతం 14 మంది దరఖాస్తు చేసుకున్నారు. సీనియర్ నాయకులు రాచమల్ల సిద్దేశ్వర్, మాజీ మంత్రి కొండ్రు పుష్పలీల, సున్నపు వసంతం, దేశమల్ల ఆంజనేయులు, పట్నం యాదయ్య, ఎం.సులోచన, పి.భీంభరత్, మంచాన్‌పల్లి ఆనందం, ఎం.కృష్ణంరాజు, నంది నరహరి, షాబాద్ దర్శన్, ఎ.సదాలక్ష్మి, పందుల రవి, కొత్తపల్లి సంతోశ్ ఉన్నారు.
- కల్వకుర్తి నుంచి ఆరుగురు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో చల్లా వంశీచంద్‌రెడ్డి, సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, మల్లేపల్లి జగన్, కేవీఎస్ రెడ్డి, అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, పి.బుగ్గయ్యగౌడ్ ఉన్నారు.
- షాద్‌నగర్ సెగ్మెంట్ నుంచి 11మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో గడ్డం శ్రీనివాస్‌యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్, మామిడి రిషికేష్‌రెడ్డి, కె.శంకరయ్య, కొంగారి పురుషోత్తంరెడ్డి, సీహెచ్ పాండురంగారెడ్డి, జేఆర్ దినేష్‌సాగర్, ఎన్.నవీన్‌కుమార్‌రెడ్డి, బి.జగన్‌మోహన్‌రెడ్డి, ఆలుగడ్డ ప్రవీణ్‌యాదవ్, అనపోసల వెంకటేశం ఉన్నారు.

చేతులు కలిసేనా..?

క్షేత్రస్థాయిలో పార్టీ బలంగా ఉన్నప్పటికీ.. నేతల అనైక్యత పార్టీ పుట్టి ముంచుతోంది. అభ్యర్థులంతా ఒకే పార్టీ జెండా కింద పని చేస్తున్నట్లు కన్పిస్తున్నా.. ఎవరికి వారు గ్రూపులుగా విడిపోయారు. లీడర్లతో పాటు కార్యకర్తల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. పార్టీ జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకత్వం ఏదైనా ఆందోళన, సమావేశానికి పిలుపునిచ్చిన సమయంలోనూ.. ఎవరికి వారుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒకరిపై మరొకరు ఆధిపత్యం సాధించేందుకు యత్నిస్తున్నారు. ఒక వర్గం మరో వర్గంపై ప్రత్యక్ష దాడులకు దిగిన సందర్భాలు లేకపోలేదు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అధిష్టానం ప్రకటించే అభ్యర్థికి మిగిలిన నేతలు సహకరిస్తారా? అంటే సర్వత్రా అనుమానమే వ్యక్తమవుతోంది.

రైతులకు అండగా పోరాడుతాం

- బీఆర్ఎస్ నాయకులకు గుణపాఠం చెప్పాలి
- మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



రైతులతో మాట్లాడుతున్న మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

మంచాల: కంపెనీల పేరుతో రైతుల భూములను లాక్కోవాలని చూస్తే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హెచ్చరించారు. రైతులకు అండగా పోరాడుతామని ప్రకటించారు. గురువారం ఆయన మండల పరిధిలోని లోయపల్లి, బండలేమూర్, ఆంబోత్‌తండా, పొర్లగడ్డ తండా, ఆరుట్ల గ్రామాల్లో పర్యటించి రైతుల భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆకుల రాజయ్య అనే రియల్ వ్యాపారి రైతులను మోసం చేసి సత్యం కంపెనీకి భూములను కట్టబెడుతున్నారని తెలిపారు. మోసపూరిత విధానాలతో భూ రికార్డులను తారుమారు చేస్తున్నారని ఆరోపించారు. సత్యం కంపెనీ భూముల విషయంలో 4 వేల ఎకరాలను ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) అటాచ్ చేసిందన్నారు. కాగా రైతులు పోరాటంతో 1,200 ఎకరాలు తిరిగి ఇచ్చారని తెలిపారు. అధికార పార్టీ ఎమ్మెల్యే సహకారంతోనే అరాచకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రైతాంగాన్ని మోసం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులకు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యుడు దాస్, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బూర నర్సయ్య గౌడ్ రాక

రైతాంగానికి అండగా ఉంటామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, జిల్లా నాయకుడు వింజమూరి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం బండలేమూర్ రైతులను కలిశారు. శుక్రవారం మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ రైతుల భూములను పరిశీలిస్తారని తెలిపారు.

నిరంతర అభ్యసనంతోనే అవగాహన



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి
- ‘అమేజాన్’ సహకారంతో నిర్మించిన గ్రంథాలయం ప్రారంభం

ఇబ్రహీంపట్నం రూరల్: జ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి ప్రజలంతా విజ్ఞానం పెంచుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన కొంగరకలాన్‌లో అమేజాన్ సంస్థ సహకారంతో నిర్మించిన గ్రంథాలయాన్ని సంస్థ ఆసియా, పసిఫిక్ రీజియన్ ప్రతినిధి జాన్ డ్రాయర్, ఇండియా ప్రతినిధి అవినాశ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ..ప్రతీ పట్నంలో, ప్రతీ పల్లెలో గ్రంథాలయాలు తప్పనిసరి అన్నారు. కాలానుగుణంగా శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగహన పెంచుకుచునేందుకు నిరంతరం అభ్యసనం అవసరమన్నారు. గ్రంథాలయం నిర్మాణానికి రూ.15లక్షలు వెచ్చించిన అమేజాన్ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ

కొంగరకలాన్‌లో ప్రభుత్వ పాఠశాల ప్రక్కన నూతన బస్టాండ్ నిర్మాణం కోసం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి పునాది రాయి వేశారు. 8వ వార్డు కౌన్సిలర్ గోపగళ్ల మహేందర్ సొంత ఖర్చుతో బస్టాండ్ నిర్మణానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిబట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ కొత్త ఆర్తిక ప్రవీణ్‌గౌడ్, 5వ వార్డు కౌన్సిలర్ వనం శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ప్రవీణ్, మధు తదితరులు పాల్గొన్నారు.

వైరస్.. సైరన్

- నగరంలో స్వైన్‌ఫ్లూ వంటి లక్షణాలు
- పెరుగుతున్న శ్వాసకోశ వ్యాధులు
- ఆందోళన అవసరం లేదంటున్న వైద్యులు

సాక్షి, సిటీబ్యూరో: నగరంలో స్వైన్ ఫ్లూ వంటి లక్షణాలతో తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయి. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో పెరుగుతున్న స్వైన్ ఫ్లూ కేసులు ఆందోళనకరంగా మారుతున్న నేపథ్యంలో నగరంలో ఇవి ప్రమాదకర ఘంటికలు మోగిస్తున్నాయి. జ్వరాలకు మూలమైన వైరస్ జాడ అంతుచిక్కడం లేదు. పలువురు జ్వరపీడిత రోగులకు స్వైన్ ఫ్లూ, కోవిడ్–19 రెండింటికి సంబంధించిన పరీక్షల ఫలితాలు ప్రతికూలంగా రావడంతోనే వైద్యులు వేరే గుర్తించని శ్వాసకోశ వైరస్ ప్రభావం ఉన్నట్లు సందేహిస్తున్నారు. అన్ని కేసులు వందశాతం రికవరీ రేటు సాధించడంతో భయపడాల్సిన అవసరం లేదంటున్నారు వైద్యులు.

గుర్తించాల్సి ఉంది..

నగర వైద్య నిపుణులు ప్రస్తుతం గాంధీ, ఫీవర్ హాస్పిటల్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో స్వైన్‌ఫ్లూ, కోవిడ్–19, ఇన్‌ఫ్లుయంజా అన్ ఇన్‌ఫ్లుయంజా వంటి వైరస్‌ల శ్రేణికి సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తున్నారు. ‘ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. గత కొన్ని నెలలుగా, శ్వాసకోశ వ్యాధుల కేసులు వచ్చినప్పటికీ... పరీక్షల తర్వాత కరోనా వైరస్, స్వైన్ ఫ్లూ ఇన్‌ఫ్లుయంజాలకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తక్కువ ఆక్సిజన్ స్వీకరణ వంటి సమస్యలు ఆ తర్వాత స్వైన్ ఫ్లూ లేదా కోవిడ్–19 పాజిటివ్‌గా మారుతుంటాయి. అయితే, ఇక్కడ అలా జరగడం లేదు ఇదీ మరో శ్వాసకోశ వైరస్ వల్ల కావచ్చునని సందేహిస్తున్నాం’అని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు చెప్పారు.

భయం వద్దు.. తీవ్రత లేదు

అంతుతెలియని వైరస్ తీవ్ర ప్రభావాలపై భయాలు అవసరం లేదని వైద్యులు అంటున్నారు.. ‘ఇప్పటి వరకు, ఈ తరహా కేసులకు సంబంధించి వందశాతం రికవరీ రేటు ఉంది. చికిత్స పొందిన అయిదు రోజుల్లోనే రోగులు కోలుకుంటున్నారు. ఉష్ణోగ్రతలో హెచ్చుతగ్గు లు ఈ వైరస్‌ల మనుగడకు ప్రతికూల పరిస్థితులను సృష్టిస్తాయి. ఈ సమయంలో భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ డైరెక్టర్ డాక్టర్ పి.శంకర్ అంటున్నారు. మనల్ని ప్రభావితం చేసే స్థాయిలో 200కంటే ఎక్కువ శ్వాసకోశ వైరస్‌లు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. వీటిలో ఇన్‌ఫ్లుయంజా వైరస్‌లు, రైనోవైరస్, ఎంట్రోవైరస్, కరోనా వైరస్‌లు, శ్వాసకోశ సిన్సిటియల్ వైరస్, పారాఇన్‌ఫ్లుయంజా వైరస్ వంటివి ఉన్నాయి. ఈ వైరస్‌లు ఏడు రోజులలోపు తగ్గిపోతాయి. పరీక్షల అవసరం రాదంటున్నారు ఆయన.

భారీగా లేదు...

ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో స్వైన్ ఫ్లూ కేసులు నమోదవుతున్నప్పటికీ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కేసుల సంఖ్య భారీగా ఏమీ లేదని అంటున్నారు. వైరస్‌ల విజృంభణకు ఆస్కారమున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

ప్రేమ కోసం వచ్చి.. పోలీసులకు చిక్కి..



బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లిన పాకిస్థానీ

- అక్కడే హైదరాబాదీ మహిళతో పరిచయం
- వివాహితులైనా తలాక్ లేకుండా ఒక్కటిగా మారి
- ఆమె నగరానికి రావడంతో అక్రమంగా వచ్చిన అతగాడు

సాక్షి, సిటీబ్యూరో: ఉత్తరప్రదేశ్‌లో సీమ హైదర్–సచిన్ మీన, ముంబైలో సంజిత కుమారీ–మహేందర్ కుమార్, మధ్యప్రదేశ్‌లో నర్సుల్లా–అంజుగా మారిన ఫాతిమా.. ఇలాంటి ‘భారత్–పాక్’ ప్రేమ కథే నగరంలో వెలుగు చూసింది. దుబాయ్‌లో పరిచయమై, సహజీవనం చేసిన పాతబస్తీ మహిళ కోసం ఓ పాకిస్థాన్ యువకుడు అక్రమంగా నగరానికి చేరుకుని చిక్కాడు. ఇతడిపై కేసు నమోదు చేసిన బహదూర్‌పుర పోలీసులు వివిధ కోణాల్లో విచారణ జరుపుతున్నారు. పాతబస్తీలోని బహదూర్‌పుర పోలీసుస్టేషన్ పరిధిలో నివసించే వివాహితకు ఇద్దరు సంతానం. ఈమె కొన్నేళ్ల క్రితం బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లింది. అక్కడ ఈమె పని చేసే కార్యాలయంలోనే పాకిస్థాన్ నుంచి వచ్చిన ఫయాజ్‌తో పరిచయం ఏర్పడింది. వివాహితుడైన ఇతడి కుటుంబం పాక్‌లోనే ఉండేది. వీరి మధ్య పరిచయం ప్రేమగా మారడంతో అక్కడే వివాహం చేసుకుని కలిసి జీవించారు. నగర మహిళ ఇక్కడ ఉన్న మొదటి భర్త నుంచి తలాక్ తీసుకున్న దాఖలాలు లేవని పోలీసులు చెబుతున్నారు.

బిహార్ మీదుగా నగరానికి ఫయాజ్..

గత ఏడాది దుబాయ్ నుంచి ఈమె నగరానికి రాగా.. ఫయాజ్ పాకిస్థాన్ వెళ్లిపోయాడు. అయినప్పటికీ వీరి మధ్య సంప్రదింపులు కొనసాగడంతో ఆమె గర్భవతి అయిందనే విషయం ఫయాజ్‌కు తెలిసింది. దీంతో గతేడాది నవంబరులో హైదరాబాద్ రావడానికి సిద్ధమయ్యాడు. పాకిస్థాన్ నుంచి నేపాల్ రాజధాని ఖాట్మండు చేరుకున్న ఫయాజ్ అక్కడ నుంచి బిహార్ మీదుగా నగరానికి అక్రమంగా వచ్చాడు. ఆ మహిళతో కలిసి కిషన్‌బాగ్ ప్రాంతంలో నివసిస్తున్నాడు. ఫయాజ్ వ్యవహారం గుర్తించిన నిఘా వర్గాలు బహదూర్‌పుర పోలీసులను అప్రమత్తం చేశాయి. గురువారం ఫయాజ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇతడి వ్యవహారంలో కుట్ర సహా మరే ఇతర కోణాలు లేవని స్పష్టం చేస్తున్న పోలీసులు వివిధ కోణాల్లో విచారణ చేస్తున్నారు.

2019లోనూ ఇదే తరహా ఉదంతం..

నగరం కేంద్రంగా 2019లోనూ ఇదే తరహా ఉదంతం చోటు చేసుకుంది. పాకిస్థానీ అయిన షేక్ గుల్జార్ ఖాన్ దుబాయ్‌లో ఉండగా ఓ మిస్డ్‌కాల్ ద్వారా కర్నూలు జిల్లా గడివేములకు చెందిన మహిళతో పరిచయమైంది. భర్తను కోల్పోయిన ఆమెతో గుల్జార్ ప్రేమలో పడ్డాడు. ఆమె కోసం సౌదీ మీదుగా నకిలీ గుర్తింపు కార్డుతో భారత్‌కు చేరుకున్నాడు. అనారోగ్యం పాలు కావడంతో మళ్లీ సొంత గడ్డపై ప్రేమ పుట్టి కుటుంబంతో సహా వెళ్లిపోవాలని భావించాడు. తన సోదరుడి సలహా మేరకు కర్తార్‌పూర్ కారిడార్ మార్గంలో వెళ్లాలని ప్రయత్నించాడు. ఆ ప్రయత్నాల్లో భాగంగా హైదరాబాద్ చేరుకున్న ఇతగాడిని నగర నేర పరిశోధన విభాగం (సీసీఎస్) ఆధీనంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు పట్టుకున్నారు. ఫయాజ్‌ను శుక్రవారం అరెస్టు ప్రకటించే అవకాశం ఉంది.

రేపు కబడ్డీ పోటీలు

షాద్‌నగర్‌రూరల్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జోనల్ స్థాయి పోటీలు శనివారం నుంచి ప్రారంభమవుతాయని ఎస్‌జీఎఫ్ జోన్ సెక్రటరీ రాజశేఖర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 14, 17 విభాగంలో బాలబాలికలకు మండల పరిధిలోని రాయికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 2న ఉదయం 9గంటలకు జోనల్ స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో నియోజకవర్గంలోని 6 మండలాల నుంచి విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటారని వివరించారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయిలో నిర్వహించే ఆటల పోటీలకు ఎంపిక చేస్తారన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వయసు నిర్ధారణకోసం క్రీడాకారులు తమ పాఠశాల నుంచి బోనఫైడ్, గత సంవత్సరం మార్కుల మెమో, ఆధార్‌కార్డుతో హాజరు కావాలని కోరారు. వివరాలకు 94414 77185, 93987 39414 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.



పూజలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, నాయకులు

పద్మశాలీ భవనం ప్రారంభం

షాద్‌నగర్: షాద్‌నగర్ పట్టణంలో నూతనంగా నిర్మించిన పద్మశాలీ భవనాన్ని గురువారం ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు జనార్దన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిషోర్, కృష్ణయ్య, చిన్నయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

భారతి సిమెంట్‌తో నాణ్యమైన నిర్మాణాలు

సంస్థ సీనియర్ టెక్నికల్ ఇంజనీర్ నితీష్‌యాదవ్

చేవెళ్ల: నాణ్యమైన నిర్మాణాలకు భారతీ సిమెంట్ పెట్టింది పేరని ఆ సంస్థ సీనియర్ టెక్నికల్ ఇంజనీర్ నితీష్‌యాదవ్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో గురువారం శ్రీనివాస ట్రేడర్స్ వద్ద తాపీ మేస్త్రీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీ సిమెంట్ సాంకేతిక ప్రమాణాలను వివరించారు. మార్కెట్లో లభించే ఇతర సిమెంట్‌తో పోలిస్తే భారతి అల్ట్రాఫాస్ట్‌తో నిర్మాణం ప్రక్రియ చాలా వేగవంతంగా పూర్తవుతుందన్నారు. అల్ట్రాఫాస్ట్ వినియోగదారులకు ఉచిత సాంకేతిక సహాయం అందజేస్తారన్నారు. వినియోగదారులకు స్లాబ్ కాంక్రీట్ సమయంలో నిపుణులైన సంస్థ ఇంజనీర్లు సైట్ వద్దకే వచ్చి సహాయపడతారని చెప్పారు. భారతీ సిమెంట్ సర్వీస్ చాలా ఫాస్ట్‌గా ఉంటుందని చెప్పారు. యాదాద్రి నిర్మాణానికి, ఆలేరు–వరంగల్ జాతీయ రహదారి, బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణాలకు భారతీ సిమెంట్ వాడకం చాలా గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా చేవెళ్లలోని 30 మంది మేస్త్రీలకు లక్ష రూపాయల ప్రమాద బీమా పత్రాలను సంస్థ తరుపున అందజేశారు. డీలర్ రాంరెడ్డి, తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు.



తాపీ మేస్త్రీలకు బీమా బాండ్లను అందజేస్తున్న నితీష్‌యాదవ్

పేకాటరాయుళ్ల అరెస్ట్

పహాడీషరీఫ్: పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ఏడుగురిని మహేశ్వరం ఎస్‌ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు... తుక్కుగూడ హర్షగూడలోని ఓ వెంచర్‌లో కొంతమంది బుధవారం అర్ధరాత్రి పేకాట ఆడుతున్నారన్న సమాచారం అందుకున్న ఎస్‌ఓటీ పోలీసులు దాడులు చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.69,760 నగదు, ఏడు సెల్‌ఫోన్లు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డవారిని విచారణ నిమిత్తం పహాడీషరీఫ్ పోలీసులకు అప్పగించారు.

బోనాలకు సర్వం సిద్ధం

- ఇబ్రహీంపట్నంలో ఆదివారం పోచమ్మ సంబురాలు
- నేటి నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు

ఇబ్రహీంపట్నం: ఆదివారం నిర్వహించే పోచమ్మ బోనాల ఉత్సవాలకు ఇబ్రహీంపట్నం సిద్ధమైంది. పట్టణంలోని రోడ్లకిరువైపుల విద్యుత్‌దీపాలను అమర్చి, మైక్ సౌండ్ రికార్డులు ఏర్పాటు చేశారు. భారీ స్వాగత తోరణాలు, విద్యుత్ దీపాల కాంతిలో అమ్మవారి చిత్రాలను ప్రధాన కూడళ్లల్లో నెలకొల్పారు. పోచమ్మ ఆలయాన్ని అంగరంగ వైభవంగా తీర్చిదిద్దారు. పట్టణంలో ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో మహంకాళీ, శ్రావణ మాసంలో పోచమ్మ బోనాల ఉత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. గణపతి పూజ, అమ్మవారికి ఒడి బియ్యం తదతర పూజా కార్యక్రమాలతో శుక్రవారం నుంచి బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. ఆలయాలకు భక్తులు పోటెత్తుతారు. ఆదివారం సాయంత్రం అమ్మవారికి బోనాలను సమర్పిస్తారు. రాఖీలు కట్టేందుకు పుట్టింటికి వచ్చే ఆడపడుచులు ఈ బోనాల జాతర ముగిసిన తర్వాత తిరిగి వెళ్తారు. దీంతో పట్టణమంతా పండగ వాతావారణం నెలకొంది.



ఇబ్రహీపట్నంలోని పోచమ్మ ఆలయం



విద్యుత్‌దీపాలతో అమ్మవారి చిత్రం

పోలీసు బందోబస్తు....

మూడురోజులపాట జరిగే బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. రెండురోజుల నుంచి వాహనాల తనిఖీలు చేపట్టారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ రామకృష్ణ తెలిపారు. శాంతియుతంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అనాథ పిల్లలకు అండగా ఉందాం

జిల్లా ఫిషర్‌మెన్ అధ్యక్షుడు మహేందర్

మొయినాబాద్ రూరల్: అనాథ పిల్లలకు అండగా ఉందామని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఫిషర్‌మెన్ అధ్యక్షుడు మహేందర్ పిలుపునిచ్చారు. రాఖీ పండుగ సందర్భంగా గురువారం బాకారంలోని శాంతినిలయం అనాథాశ్రమంలోని పిల్లలతో రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాకారం వార్డు సభ్యురాలు లక్ష్మి రాఖీలు కట్టి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం మహేందర్ మాట్లాడుతూ.. పిల్లలను అన్నివిధాల ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం ఇన్‌చార్జి నర్సింహులు, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిందితులను పట్టుకుంటాం

ఇన్‌స్పెక్టర్ సురేష్

నందిగామ: శివలింగాన్ని ధ్వంసం చేసిన దుండగులను త్వరగా పట్టుకుంటామని ఇన్‌స్పెక్టర్ సురేష్ అన్నారు. మండల పరిధిలోని నర్సప్పగూడ శివారులోని వెంకటగిరి కొండను ఆయన గురువారం సందర్శించి.. లింగం ధ్వంసమైన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. శివలింగంను ధ్వంసం చేసిన వారిని గుర్తించే పనిలో ఉన్నామని, సాంకేతికంగా గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. శివలింగాన్ని ఐదురోజుల ముందే ధ్వంసం చేశారనే ప్రాథమిక సమాచారం వచ్చిందని వివరించారు. గ్రామస్తులు సమన్వయం పాటించాలని, ఏమైనా సమాచారం ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే వెంకటగిరికొండను, లింగం ధ్వంసమైన ప్రదేశాన్ని క్లూస్ టీం బృందం పరిశీలించి వివరాలను సేకరించారు.



ఘటనా స్థలంలో వివరాలు సేకరిస్తున్న క్లూస్‌టీం

చెరువులో పడి వ్యక్తి మృతి

కొందుర్గు: చెరువులో పడి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని మహదేవ్‌పూర్‌లో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన మల్లేశ్(28) మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం తాగిన మైకంలో గ్రామశివారులోని కమాల్‌సాగర్ చెరువులో పడ్డాడు. స్థానికులు చెరువులో ఎంత వెతికినా ఫలితం దక్కలేదు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వరి సంఘటనా స్థలానికి చేరుకని.. అగ్నిమాపక సిబ్బంది సహకారంతో చెరువులో గాలించి మృతదేహాన్ని బయటికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్‌ఐ కృష్ణయ్య తెలిపారు.



మల్లేశ్ మృతదేహం

బైక్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

బైకిస్టు దుర్మరణం

ఆమనగల్లు: విఠాయిపల్లి హనుమాన్ దేవాలయం వద్ద హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని అలియాబాద్‌లో బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్న తోకల వినోద్ గురువారం బైక్‌పై ఆమనగల్లు వస్తుండగా విఠాయిపల్లి గ్రామ సమీపంలోని హనుమాన్ దేవాలయం వద్ద అచ్చంపేట నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో వినోద్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుడి సోదురుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని వినోద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు ఎస్‌ఐ బల్‌రాం తెలిపారు.



వినోద్ (ఫైల్)

లోక్‌అదాలత్‌లో సత్వర పరిష్కారం

రిటైర్డ్ జడ్జి సాంబశివరావు

చేవెళ్ల: పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసమే లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామని రిటైర్డ్ న్యాయమూర్తి సాంబశివరావు తెలిపారు. గురువారం చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండోరోజు నిర్వహించిన లోక్‌అదాలత్‌లో 78 డ్రంకన్‌డ్రైవ్ కేసులు పరిష్కరించామని తెలిపారు. నిందితులకు రూ.2,02,500 జరిమానా విధించినట్లు తెలిపారు. ఈనెల 9వ తేదీ వరకు లోక్ అదాలత్ కొనసాగుతుందని తెలిపారు. చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్లలో నమోదైన ట్రాఫిక్ కేసులను పరిష్కరించుకోవచ్చని సూచించారు. ట్రాఫిక్ సీఐ సైదులు, ఎస్‌ఐ విఠల్‌రెడ్డి, ఏఎస్‌ఐ చందర్‌నాయక్, సిబ్బంది ఉన్నారు.



ట్రాఫిక్ కేసులు పరిష్కరిస్తున్న అధికారులు

10కిలోల గంజాయి పట్టివేత

మణికొండ: ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులే టార్గెట్‌గా గంజాయిని తెచ్చి అమ్ముతున్న ముఠాను నార్సింగి పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...అసోం రాష్ట్రానికి చెందిన పర్సల్ గోగాయి, రతన్ బార్వా, భారత్ గోగాయి, బిట్టు గో గాయి అనే యువకులు నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మై హోం అవతార్ అపార్ట్‌మెంట్ జంక్షన్‌లో గంజాయి అమ్ముతున్నా రు. ఆ సమాచారం అందిన వెంటనే నార్సింగి ఎస్సైలు మురళి, సుకేందర్‌రెడ్డి, సిబ్బంది అక్కడకు వెళ్లి వారిని అదుపులోకి వారి వద్దనుంచి 10 కేజీల గంజాయి, 6 మొబైల్ ఫోన్‌లు, పాలిథిన్ కవర్, పిస్టలను స్వా దీనం చేసుకున్నారు. నిందితులంతా అస్సాం రాష్ట్రానికి చెందిన వారని , వారంతా గచ్చిబౌలిలో సెక్యూరిటీ ఉద్యోగాలు చేస్తున్నారని పోలీసులు తెలిపారు. వారిని గురువారం రిమాండ్‌కు తరలించామని పేర్కొన్నారు.

అప్పల బాధతో యువకుడి ఆత్మహత్య

కుత్బుల్లాపూర్: అప్పుల బాధతో ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.. పోలీసులు తెలిపిన మేరకు.. జయరామ్‌నగర్‌కు చెందిన దొండే రామ్‌కు ఒక కుమార్తె, కుమారుడు శుభమ్ సాలుంకే (22)లు ఉన్నారు. కాగా శుభమ్ పలువురి వద్ద అప్పులు చేయడంతో ఇటీవల అప్పుల వారి ఒత్తిడి తీవ్రతరమైంది. దీంతో మనస్తాపానికి గురైన శుభమ్ ఈ నెల 31వ తేదీ అర్ధరాత్రి చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. గురువారం ఉదయం కుటుంబ సభ్యులు నిద్రలేచి చూసేసరికి వేలుడుతూ కనిపించడంతో అతన్ని కిందకు దింపి పరిశీలించగా అప్పటికే మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తాగినమైకంలో గుంతలో పడి..

మూడురోజుల అనంతరం వ్యక్తి మృతి

షాబాద్: తాగిన మైకంలో రోడ్డు పక్కన ఉన్న గుంతలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన షాబాద్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... షాబాద్ గ్రామానికి చెందిన బాల్‌రాజ్ (50) మూడురోజుల క్రితం ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. బంధువుల వద్ద, స్నేహితుల వద్ద ఎంత వెతికినా అతని ఆచూకీ లభ్యం కాలేదు. గురువారం మధ్యాహ్నం షాబాద్ గ్రామ సమీపంలోని ఓ హోటల్ పక్కన ముంబాయి–బెంగుళూరు లింక్ జాతీయ రహదారి పక్కనే ఉన్న గుతలో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నట్లు గమనించిన హోటల్ సిబ్బంది స్థానికులకు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో గుంతలో పడటంతో ఎవరూ చూడలేదు. దీంతో అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు చెప్పారు. మూడు రోజులుగా నీరు, భోజనం లేక కోమాలోకి వెళ్లిపోయి మృతిచెందినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భార్య లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బాల్‌రాజ్ (ఫైల్)

దళిత బాలిక కిడ్నాప్ కేసులో..

నిందితుడికి ఐదేళ్ల జైలు

అబ్దుల్లాపూర్‌మెట్: దళిత బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు కిడ్నాప్‌కు యత్నించిన ఓ యువకుడికి ఐదేళ్ల జైలుశిక్షతో పాటు రూ.20వేల జరిమానా విధిస్తూ 9వ అదనపు స్పెషల్ పోస్కో కోర్టు న్యాయమూర్తి గురువారం తీర్పునిచ్చారు. 2017వ సంవత్సరంలో హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మజీద్‌పూర్ గ్రామంలో చోటు చేసుకున్న సంఘటనకు సంబంధించి అబ్దుల్లాపూర్‌మెట్ సీఐ మన్మోహన్ తెలిపిన వివరాలు.. మజీద్‌పూర్ గ్రామంలో దళిత సామాజికవర్గానికి చెందిన ఓ బాలిక స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తుండగా.. 4 జనవరి 2017న పాఠశాల నుంచి సాయంత్రం ఇంటికి తిరిగి వస్తుండగా గ్రామానికి సమీపంలో ఉన్న కల్లు గుడిసెల వద్దకు రాగానే అదే గ్రామానికి చెందిన శ్రీకాంత్, రమేష్‌కుమార్ కారులో వచ్చి బాలికను అడ్డుకుని కిడ్నాప్‌కు యత్నించారు. ఆ బాలిక కేకలు వేయడంతో ఆమెను అక్కడే వదిలిపెట్టి పారిపోతుండగా.. స్థానికులు పట్టుకున్నారు. బాధితురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితులను అరెస్టు చేసి అరెస్ట్ చేసి కోర్టు సూచనమేరకు జ్యుడీషియల్ కస్టడీకి తరలించి చార్జిషీట్ దాఖలు చేశారు. ఈనెల 30న విచారణ సందర్భంగా 9వ అదనపు స్పెషల్ పోస్కో కోర్టు న్యాయమూర్తి హరీష ఈ కేసులో ఏ–2 నింధితుడిగా మండలి శ్రీకాంత్‌కు ఐదేళ్ల జైలుశిక్షతో పాటు రూ.20వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కాగా ఏ–1గా ఉన్న పల్లెపాటి రమేష్‌కుమార్ కొన్నిరోజుల క్రితమే మృతిచెందినట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో విచారణ అధికారులుగా ఉన్న పోలీసు అధికారులను, సిబ్బందిని రాచకొండ సీపీ చౌహాన్ అభినందించారు.



నిందితుడు శ్రీకాంత్

సమాజ రక్షణకు గ్రేహౌండ్స్



అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న డీజీ విజయ్‌కుమార్

మణికొండ: సమాజహితం కోసం గ్రేహౌండ్స్ సిబ్బంది వారి విధుల్లో భాగంగా అనేక రోజులు తమ కుటుంబాలను వదిలి అడవుల్లో విధులు నిర్వర్తిస్తారని వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి ఎంత చేసినా తక్కువేనని గ్రేహౌండ్స్, ఆక్టోపస్ అడిషనల్ డీజీ విజయ్‌కుమార్ అన్నారు. గురువారం నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాష్ట్ర గ్రేహౌండ్స్‌లో ఉన్న వాగ్దేవి స్కూల్‌లో నూతన తరగతి గదులను ఆయన సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, ఏఆర్‌కే–ఎస్‌పీహెచ్‌ఎస్ 88 ఫౌండేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాస్‌నగర్ గ్రేహౌండ్స్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న వాగ్దేవి ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులకు తరగతి గదుల కొరత ఉందని అడిగిన వెంటనే నూతన తరగతి గదులను నిర్మించేందుకు ముందుకు వచ్చిన పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఏఆర్‌కే–ఎస్‌పీహెచ్‌ఎస్–88 ఫౌండేషన్ సిబ్బంది పూర్తి చేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సీపీ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ.. హైదర్‌గూడలోని సెయింట్ పాల్స్ స్కూల్‌లో 1988 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు కలిసి ఏఆర్‌కే–ఎస్‌పీహెచ్‌ఎస్ 88 ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి సమాజానికి తమ వంతు సాయం అందిస్తున్నారని, తాను అందులో సభ్యుడిగా ఉన్నందుకు గర్విస్తున్నానన్నారు. 2004లో వ్యాస్‌నగర్, గ్రేహౌండ్స్‌లో అప్పటి డీజీపీ అనురాగ్ శర్మ వాగ్దేవి స్కూల్‌ను ప్రారంభించారన్నారు. అందులో విద్యార్థుల సంఖ్య పెరుగుతుండటంతో తరగతి గదులు సరిపోవటం లేదనే విషయాన్ని తెలుసుకుని ప్రస్తుతం మరో నాలుగు గదులను నిర్మించామన్నారు. ఆర్క్ ఫౌండేషన్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ ఫౌండేషన్ తరపున విద్య, వైద్యం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. పోలీసు అధికారులు రోహిత్‌రాజు, రమేష్, సోమేశ్వర్‌సింగ్, వినాయకరావు, డాక్టర్ సుధీర్‌ప్రసాద్, రాజేశ్‌బో, రాజేశ్‌కుమార్ అగర్వాల్, ప్రిన్సిపాల్ జ్యోతి పాల్గొన్నారు.